## ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలి

**-ఎన్నికల పరిశీలకులు టెన్సింగ్ భూటియా**

**హుస్నాబాద్, నవంబరు 21,ప్రభాతవార్త :** ఎన్నికల నియామవళి ప్రకారం విధులు నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు ఐపిఎస్ అధికారి టెన్సింగ్‌భూటియా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఖాజీపేట ఏసిపి డేవిడ్‌రాజు,సిఐ ప్రవీణ్,ఎల్కతుర్తి ఎస్ఐ రాజ్‌కుమార్, సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విషయంలో పోటీస్ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఏ విషమైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.ప్రధానంగా చెక్‌పోస్టులో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు.గజ్వేల్,సిద్దిపేట,హుస్నాబాద్,దుబ్బాక నియోజకవర్గాల ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైనా తమ దృష్టికి తీసుకురవాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు.ఈ విషయంలో ఎన్నికల ప్రశాంతవాతారణాన్ని చెడగొడితే భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం(బ్యాలెట్ యూనిట్స్) మొదటి విడత సప్లమెంటరీ ర్యాండమైజేషన్ చేయడానికి కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గ అదనపు బ్యాలెట్ బాక్స్‌లు అవసరం కావడంతో 082 అదనపు బ్యాలెట్ యూనిట్లను కేటాయించి ర్యాండమైజేషన్ నిర్వహించారు. అనంతరం కొండపాక మండల కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్లో బ్యాలెట్ యూనిట్లను ఈఎంఎస్ ద్వారా స్కానింగ్ చేసి గజ్వేల్ రిటర్నింగ్ అధికారికి ఈవీఎంలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), మజార్ మాలిక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ప్రశాంత్ జీవన్ పాటిల్

## ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తాం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఈవీఎం ద్వారా ఓట్లు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ రోజు జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఈవీఎం, వివి ప్యాట్ ద్వారా ఓటు వేసే విధానంపై ఫ్లెక్సీని ప్రదర్శిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు చేరిన ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ముద్రించిన ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రూమ్‌లోకి వెళ్లిన తర్వాత బ్యాలెట్ యూనిట్‌లో ఎలా ఓటు వేయాలి మీరు ఎంచుకున్న అభ్యర్థికి ఎలా ఓటు వేయాలో ఫ్లెక్సీలో క్లియర్‌గా చూపించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటువేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తామని ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ రవికుమార్, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్ పాల్గొన్నారు.

## కదిలిన యువ ఓటర్ల చైతన్యం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త:**

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో (మెదక్, నర్సాపూర్) నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా స్వీప్ ఆధ్వర్యంలో అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నిక అధికారి, కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అందులో భాగంగా మంగళవారం వాక్ ఫర్ ఓట్ అనే స్లోగన్‌తో రాందాస్ చౌరస్తా నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగింది. ఇందులో సుమారు 2 వేల మంది యువఓటర్లు, భవిష్యత్ ఓటర్లు జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాలల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు సభలో యువ ఓటర్లను ఉద్దేశించి కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ నవంబర్ 30న పోలింగ్ కేంద్రంలో ముందుగా పండుగ వాతా వరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే సీవిజిల్ యాప్/19 50 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు చేసుకున్న యువ తరం ఖచ్చితంగా ఓటును వినియోగించుకోవాల న్నారు. తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా చూడాలని హామీ ఇవ్వాల న్నారు. అనంతరం యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధాకృష్ణ, డీఐఈవో సత్యనారాయణ, మెదక్ ఆర్‌వో రాజేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి/డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డీవైఎస్‌వో నాగరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాప కులు, కళాజాత బృందాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**సీపీ శ్వేత**



పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**బెజ్జంకి, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట సీపీ శ్వేత అన్నారు. ఎన్నికల దృష్ట్యా మంగళవారం బెజ్జంకి పోలీసు స్టేషన్‌ను అమె సందర్శించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలపైఐ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సి న జాగ్రత్తలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతియువత వాతావరణంలో ప్రశాంతంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. అమె వెంట సిద్దిపేట ఏసీసీ కేతినేని సురేందర్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు, ఎస్ఐ నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిసి బిడ్డను సిఎం చేయాలన్నదే బిజెపి లక్ష్యం

**ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు**

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), నవంబర్21, ప్రభాతవార్త:**

పదేళ్ల కారు పాలనలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని బల్వాంతపూర్, అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి రఘునంధన్ రావుకి డప్పు చప్పులతో, డోలు, దెబ్బలతో, బోనాలతో ఆటపాటలతో గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏ ఒక్క దళితునికైన దళిత బంధు కాని బిసిబంధు వచ్చిందా అని అడిగారు. బిఆర్ఎస్ కార్యకర్తలకే దళిత బంధు, బిసి బంధు ఇచ్చరే తప్ప ఏ ఒక్క నిరుపేదకైన దళిత బంధు, బిసి బంధు ఇవ్వలేదని ఆరోపించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన మూడు సంవత్సరాల్లోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని, ఈ ఎన్నికల్లో మరోసారి నన్ను ఆశీర్వదిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలో అభివృద్ధి చేసి దేశానికే రోల్ మోడల్‌గా దుబ్బాకను తీర్చి దిద్దుతానన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయికుమార్ గౌడ్, అంబాటి బాలేష్ గౌడ్, సత్యనారాయణ, సొడు కిష్టయ్య, స్వామి, ఎల్లేష్, మాజి సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు వెంకట్ రెడ్డి, ఆశోక్, ప్రశాంత్, మంగళి శ్రీనివాస్, గొత్రాల నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునంధన్‌రావు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబర్ 21, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాల పాలవుతామని మెదక్ ఎమ్మెల్యే పద్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యూసుఫ్‌పేట, ఆరేపల్లి, కుర్తివాడ, దౌలాపూర్, మిన్‌పూర్, మల్లంపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు ఇస్తుందని, మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్మెంట్ భూముల నిభంధనలను సులభతరం చేసి భూ హక్కులు కల్పిస్తామన్నారు. పొడు భూములకు సైతం భూ హక్కులు కల్పించనున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు బంధు ఆపమని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. కాంగ్రెస్ వారు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన గెలవలేరన్నారు. కాంగ్రెస్‌లో ఎప్పటికి కుర్చిల కొట్లాటనే ఉంటుందని, గతంలో మెదక్ నుండి గెలిచిన మైనంపల్లి హనుమంతరావు మెదక్ వద్దు హైదరాబాద్ ముద్దు అని వెళ్లి మళ్లీ 13 సంవత్సరాలకు మెదక్ నియోజకవర్గానికి కొడుకును సంకలో పెట్టుకుని వచ్చారని, 13 ఏళ్లుగా మెదక్ నియోజకవర్గాన్ని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఆయన కేవలం గిన్నెలు, గ్లాసులు ఇచ్చిండన్నారు. నీళ్ల లేనప్పుడు బోర్లు ఎందుకు వేయలేదని, ఇప్పుడేందుక వేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మవద్దని, వారిని నమ్మితే నట్టేట మునుగతమన్నారు. కేసీఆర్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఆమె వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, జిల్లా రైతు కమిటీ అధ్యక్షులు సోములు, మండల పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జగన్, రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు దాసు, శ్రీనాథ్‌రావు, స్రవంతి శ్రీనివాస్, లింగారెడ్డి, దానయ్య, నవీన్,రాణి, కిష్టయ్య, విజయ, తిరుపతి రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, శివశంకర్, మనోహర్, వెంకటేశం, సాయిలు, పెంటయ్య, నాయకులు చావ బాపరావు, దుర్గయ్య, సాయిరెడ్డి, కిష్టారెడ్డి, రఘు, భూషణం, గోపాల్, లక్ష్మణ్, ఉస్మాన్‌గౌడ్, వెంకటేశం తదితరులు ఉన్నారు.



బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## అధికారులు విధులను బాధ్యాతయుతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా**

**నర్సాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

ప్రసుత్తం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు విధులను బాధ్యాతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారులు పివోలకు, ఏపివోలకు పలు సూచనలను, సలహాలను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌నియోజకవర్గంలో 1072 ఎన్నికల విధులు నిర్వహించే పివోలు, ఏపివోలు ఈ నెల 22, 23, 24, 25 తేదీలలో తమ ఓటు హక్కును నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో కూడ తమ ఓటు హక్కును వినియోగించకోవాలని ఆయన సూచించారు. ఇతర నియోజకవర్గాల నుండి వచ్చిన ఎన్నికలు నిర్వహించే అధికారులు, మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించే అదికారులు, పోలీస్ సెక్టోరియల్ అధికారులు ఈనెల 23,24, 25, తేదీలలో ఐడిఓసిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించకోవాలన్నారు. అనంతరం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో బ్యాలెట్ పేపర్‌లను ఆయన పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఈ నేపధ్యంలో నియోజకవర్గం లోని పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ తీరును నివేదిక రూపంలో అందించాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యాతయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రిటర్నింగ్ అదికారి, ఆర్డీవో శ్రీనివాసులు, నోడల్ అధికారి శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో బ్యాలట్ పేపర్‌లను పరిశీలిస్తున్న రాజర్షిషా తదితరులు



ఆర్బన్ పార్క్‌ను సదర్శించిన హిమాచల్ ప్రదేశ్ అటవీశాఖ అధికారులు

## నర్సాపూర్ అర్బన్ పార్క్‌ను సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ అటవీశాఖ అధికారులు

**నర్సాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆర్బన్ పార్క్‌ను, వివిధ అటవీ అభివృద్ధి పనులను మంగళవారం హిమాచల్‌ప్రదేశ్ అటవీశాఖఅధికారులు సందర్శించారు. నర్సాపూర్ ఆర్బన్ పార్క్‌తోపాటు అటవీ ప్రాంతాన్ని వారు సందర్శించి పరిశీలించారు. తెలంగాణ హరితహారం కార్యక్రమం కింద ఏర్పాటుచేసిన ప్లాంటేషన్ పరిశీలించడం జరిగింది. ప్లాంటేషన్‌తోపాటు వాచ్‌టవర్, వాటరింగ్, హార్వేస్టింగ్, స్ట్రక్చర్స్, ఎకోసిస్టమ్ వంటి అభివృద్ధి పనులవారు తిలకించి పరిశీలించారు. ఈ మేరకు నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వివిద అటవీ అభివృద్ధి పనులు, ఆర్బన్ పార్క్‌ను చూసి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో హిమాచల్ ప్రదేశ్ అటవీ అదికారులతో పాటు మెదక్ జిల్లా డిఎఫ్‌వో రవిప్రసాద్, సిసిఎఫ్ రాజన్నా సిరిసిల్లా సర్కిల్ సైదులు, నర్సాపూర్ ఫారెస్ రేంజి అధికారి అంబర్‌సింగ్ ,ఫారెస్ట్ సెక్షన్ ఆపిసర్ బాలేశ్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

### అన్ని వర్గాలను మోసం చేసిన బిఆర్ఎస్ సర్కారు : రఘునందన్‌రావు

**మిరుదొడ్డి, నవంబర్ 21, ప్రభాతవార్త :** దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు పేరుతో బిఆర్ఎస్ లక్షల మంది దరఖాస్తులు తీసుకొని దళితులను, బీసీలను మోసం చేసిందని దుబ్బాక తాజా మాజీ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు.మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేలో పర్యటించి మాట్లాడారు. గత 10 యేండ్ల పాలనలో బిఆర్ఎస్ నాయకులు ఏమి చేశారో నిలదీయాలన్నారు. దుబ్బాకకు రావాల్సిన నిధులను సిద్దిపేటకు తీసుకపోయింది మంత్రి హరీష్‌రావు కాదా అని ప్రశ్నించారు. దుబ్బాక అభివృద్ధిని అడ్డుకున్నది మంత్రి హరీష్‌రావేనని మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో తాను గెలిచిన తర్వాత దుబ్బాకను ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ, బాలేష్‌గౌడ్, దేవరాజు, రోశయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సిఐ భానుప్రకాష్**

**కొండపాక, నవంబర్ 21, ప్రభాతవార్త :** ప్రశాంతమైన వాతావరణంలో ఓలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు త్రి టౌన్ సిఐ భానుప్రకాష్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పోలీస్ కమీషనర్ స్వేత అదేశాల మేరకు మర్పడ్గ, దద్దెడ, సిర్సనగండ్ల గ్రామాల్లో సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వజ్రాయుదం లాంటిదని తెలిపారు. ప్రలోభలకు లొంగకుండా నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైన బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వలన్నారు. నిర్భయంగా ఓటువేసి ఓటింగ్ శాతన్ని పెంచాలని వివరించారు. గ్రామాలలో ప్రచారనికి ఎ పార్టీ వారు వచ్చిన అడ్డుకోవద్దన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎవైన సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950కి పోన్ చేయాలన్నారు.

### బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జైలుశిక్ష

**మర్కుక్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల రమేష్ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో ఒక సంవత్సరం జైలుశిక్ష విధించడం జరిగిందని మర్కుక్ ఎస్ఐ శంకర్ తెలిపారు. మ్యాకల రమేష్‌పై గతంలో కేసులు ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అతన్ని ఈనెల 15వ తేదీన మర్కుక్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. బైండోవర్ నిబంధనలను రమేష్ ఉల్లంఘించడంతో అతన్ని తహసీల్దార్ ముందు హాజరుపర్చగా విచారణ జరిపి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

### నువ్వా నేనా అంటూ ముమ్మర ప్రచారం

**శివ్వంపేట, నవంబర్ 21 ప్రభాతవార్తం**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నర్సాపూర్ నియోజకవర్గంలో రాజకీయవేడి తీవ్రంగా కనిపిస్తుంది. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. మొదటి జాబితాలోనే నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుండి అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డి, బీజేపీ అభ్యర్థిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎర్రగొళ్ల మురళీ యాదవ్‌లను తమ పార్టీ అధిష్టానాలు ఖరారుచేశారు. కాగా ఇప్పటివరకు వారు రెండుసార్లు నియోజకవర్గంలో అన్ని మండలాలను చుట్టి వచ్చారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో మూడు పార్టీల అభ్యర్థులు పూర్తిస్థాయిలో ముమ్మర ప్రచారంలో నిమగ్నమై ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. నువ్వా నేనా అనే రీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రచారం ముమ్మరంచేయడంతో రాజకీయంలో వేడి పుట్టింది. నర్సాపూర్‌లో త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మధ్య పోటీ అధికంగా ఉంటుం దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు.



సునీతాలక్ష్మారెడ్డి | ఆవుల రాజిరెడ్డి | మురళీ యాదవ్

చారిత్రక కోటగా పేరున్న నర్సాపూర్ గడ్డ పై జెండా ఎగరవేసేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు వ్యూహప్రతివ్యూహాలతో పాటు స్కెచ్‌లు వేస్తూ ముమ్మర ప్రయత్నాలు చేస్తు న్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే కాకుండా మదన్‌రెడ్డి ఆశీర్వాదం తనకు ఉంటుందని, తాను తప్పకుండా గెలుస్తానని సునీతారెడ్డి ధీమాతో ఉండ గా, తమ ఓటు బ్యాంకు నిలకడగా ఉందని, ప్రభు త్వంపై వ్యతిరేక ఉన్న ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి తనను గెలిపిస్తారని ఆ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అంటున్నారు.

నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు, గిరిజనులు తమవైపే ఉంటున్నారని ఆయన అన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధి, హిందువుల ఓట్లు, ప్రధానంగా బీసీ అభ్యర్థిగా నిలిచిన తనను ప్రజలు తప్పకుండా గెలిపిస్తారని బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్ ధీమాతో ఉన్నారు. ఇలా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య రసవత్తర పోటీ ఉంటుం దని ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ పోటీలో గెలుపు ఎవరిదో వేచి చూడాల్సి ఉంది.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## 23న జహీరాబాద్‌లో సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**జహీరాబాద్, నవంబర్ 21 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచార నిమిత్తం ఈ నెల 23వ తేదిన జహీరాబాద్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ సభ జరిగే ప్రాంగణాన్ని హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్‌స్థలాన్ని టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎం. శివకుమార్‌లతో కలిసి ఎమ్మెలేన కోనింటి మానిక్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనింటి మానిక్‌రావు మాట్లాడుతూ జహీరాబద్ పట్టణంలోని అల్గోల్ రోడ్డులోని అల్వా కంపెనీ ప్రక్కన గల స్థలంలో మూడు గంటలకు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం సభకు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన ప్రజలకు కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఝరాసంగం జడ్పీటీసీ వినిల నరేష్, గుండప్ప, వెంకటేశం, సయ్యద్ మోయుద్దిన్, ఇజ్రాయిల్‌బాబి పాల్గొన్నారు.

## సకల జనులకు అండగా బిజెపి

**-జాతీయ నాయకులు కైలాష్ రాంచదర్‌గుప్త**

**శివ్వంపేట, నవంబర్21 ప్రభాతవార్త:** దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండాను ప్రజలు ఆశీర్వదిస్తే సకల జనులకు మోడీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కైలాష్ రాంచదర్‌గుప్త జిల్లా పర్యటనలో భాగంగా శివ్వంపేటలో సోమవారం మీడియాతో మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడటం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ప్రధాని మోడీ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పూర్తిగా కమర్షియల్ ప్రభుత్వంగా మారిందని రాంచందర్‌గుప్త ఆరోపించారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వ హయాంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మెనిఫెస్టో విడుదల చేసిందని, దీన్ని ప్రజలు గమనించి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 20 గ్యారంటీలతో బీజేపీ మెనిఫెస్టో ఉందని, బీజేపీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలోనే మరో 20 సంవత్సరాలు అధికారంలోనే ఉంటుందని కైలాష్ రాంచందర్‌గుప్త గుర్తు చేశారు.ఎక్కడ చూసినా బీజేపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తప్పకుండా బీజేపీని ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటు వేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలి

**ఎంపిడివో శ్రీనివాస్‌వర్మ**



బస్వాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ

**జగదేవ్‌పూర్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జగదేవ్‌పూర్ మండలపరిధిలోని బస్వాపూర్, ఎల్లాయగూడ, పిటివెంకటాపూర్, రాయవరం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మంగళవారం మండలపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌వర్మ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్నిసౌకర్యాలు కల్పించాలన్నారు. వృద్దులు కూర్చునే విధంగా కుర్చీలు, విక లాంగుల కోసం వీల్‌చైర్స్, తాగునీరు, టెంట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, ప్రశాంత్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కలిసి పని చేద్దాం...డిపోను లాభాల బాటలో నడిపిద్దాం

**హుస్నాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** కలిసి పని చేసుకుంటు హుస్నాబాద్ బస్‌డిపోను మరింత లాభాల భాటలో నడిపించుకుందామని హుస్నాబాద్ బస్‌డిపో మేనేజరు వెంకటేశ్వరు అన్నారు.మంగళవారం రోజున డిపోలో ఆదర్శ ఉద్యోగుల సన్మానసభ ఏర్పాటు చేశారు.అక్టోబరు నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు,వివాహ,శుభ కార్యక్రమాలకు ఆర్టీసి బస్సులను బుకింగ్ చేయించిన ఉద్యోగులకు సర్టిఫికెట్లతో పాటు డ్రైవర్,కండక్టర్లకు నగదు బహుమతులు అందజేశారు.డిపోలో కార్మికులు,ఉద్యోగులు డిపో అభివృద్ధి కొరకు కష్టపడుతున్నారని,మరింత అభివృద్ధి చెందేదుకు అందరూ కలిసి పని చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపో సూపరిండెంట్,శ్రీధర్,అకౌంటెంట్ లక్ష్మారెడ్డి,ఎమ్ఎఫ్ సామ్యూల్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగులకు సర్టిఫికెట్లు నగదు బహుమతులు అందిస్తున్న డిపో మేనేజరు వెంకటేశ్వర్లు

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), నవంబర్ 21, ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన భూంపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్‌రావు కథనం ప్రకారం... భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి రాములు(50) వ్యవసాయం చేసుకుంటూ కుంటుబాన్ని పోషించుకునే వాడన్నారు. గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో పాడి గేదెను మేపడానికి అతడు వెళ్లాడు. పాడి గేదెను మేపుతుండగా విద్యుత్ ఎల్‌టి లైన్ తీగ తెగి నెలపై పడి ఉంది. ఈ విషయాన్ని అతడు గమనించక విద్యుత్ వైర్‌పై కాలు వేయడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెంది ఉన్న రాములుని చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీస్‌లకు సమచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరి విద్యుత్ వైర్లను గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ ఏఈ కనకయ్య విద్యుత్ షాక్‌తో రాములు మృతి చెందాడని నిర్ధారించడం జరిగింది. మృతుడి సోదరుడు నర్సింలు విద్యుత్ షాక్‌తో రాములు మృతి చెందాడని పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ భూవనేశ్వర్ రావు తెలిపారు.

